AP 4PG 04 12 2024 WEDNESDAYY qxp_Layout 1 03-12-2024 10:11 PM Page 3

ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కి కృతజ్ఞతలు తెలిపిన ఆయకట్టు రైతులు

శింగనమల, డిసెంబర్ 3 (అనంత ప్రభ)

శింగనమల మండలం చక్రాయపేట, శివపురం, బండమీద పల్లి ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయకట్టు రైతులు మాట్లాడుతూ శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ గారి ఆదేశాల మే-రకు రంగరాయుల చెరువు ఆయకట్టు కింద వరి పంట సాగు చేసుకోవడానికి కాలువ లో ఉన్న ముళ్లపదలను, పూటికను తీయడం చాలా సంతోషంగా ఉ ందని ఆయకట్టు రైతులు ఎమ్మెల్యే బండారు శ్రావణి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. టిడిపి నాయకులు బండమీద పల్లి కాయల రమణ యాదవ్, కాయల జయరాముడు, బోయ సత్తి, ఎర్రి స్వామి, పెద్ద తిరుపతయ్య, చిన్న తిరుపతయ్య, చెన్నయ్య, గురుస్వామి, ప్రతాప్, రాముడు, నరసింహ రెడ్డి, నారాయణరెడ్డి, చిన్నయ్య, తిరుపాలు, రామన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ దివ్యాంగులు దినోత్సవం

శింగనమల, డిసెంబర్ 3 (అనంత ప్రభ)

మండల కేంద్రంలో మంగళవారం అంతర్జాతీయ దివ్యాంగులుదినోత్సవం ఘనంగా నిర్వహించినట్లు మండల జడ్పీ హైస్కూల్ స్కూల్లో.జరుపుకున్నారు.ఆర్టీసీ బస్టాండ్ నుండి ర్యాలీతో వస్తు దివ్యాంగులు.ఐక్యత వర్ధిల్లాలి, దివ్యాంగులు అడ్డా పేర్లతో పిలువ రాదని అని నినాదాలు చేస్తూ ఎమ్మార్వో ఆఫీస్ ఎదురు దగ్గర ఉన్న ఫాదర్ ఫెర్రర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు వారు మాట్లాడుతూ ఎన్నో రంగాలలో అందరికీ ఆదర్శవంతంగా

విద్యార్థి సంఘాలా?వసూళ్ల సంఘాలా?!

- కుప్పలు తెప్పలుగా విద్యార్థి సంఘాలు
- సంఘాల ముసుగులో అక్రమ వసూళ్ల దందా!

ఉరవకొండ, డిసెంబర్ 3 (అనంత ప్రభ)

పుట్టగొడుగుల్లా కుప్పలు తెప్పలుగా విద్యార్థి సంఘాలు పుట్టుకొస్తున్నాయి. విద్యార్థి సంఘాలా లేక వసూళ్ల సంఘాలా అని పలు విద్యాసంస్థల యాజమాన్యాలు ఆరోపణలు గుప్పిస్తున్నాయి. విద్యాసంస్థల యాజమాన్యాలకుసంఘాలనేతలు పెద్ద తలనొప్పిగా మారుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విద్యా సమస్యల విషయంలో పనిచేసే సంఘాలు మాత్రం కొన్ని మాత్రమే ఉండగా మిగిలిన సంఘాలు మాత్రం నామ్ కే వాస్తే గా కొనసాగుతున్నాయి. కొన్ని సంఘాల నేతలు విలాసాలకు అలవాటు పడి కేవలం ధనార్జనేధ్యేయంగా పనిచేస్తున్నాయి.

– విద్యార్థి సంఘం నాయకుడు అంటే ఏదో ఒక కళాశాలలో చదువుతూ ఉండాలి. ఆ విద్యార్థికి నాయకత్వ లక్షణాలు ఉంటే నాయకునిగా చలామణి అయితే ఎవరైనా హర్షిస్తారు. అలా కాకుండా, అసలు చదువుకున్నప్పటికీ విద్యార్థి సంఘాల నేతలుగా కొనసాగుతూ విద్యా సంఘాల నేతలుగా కొనసాగుతూ విద్యాసంస్థల యాజమాన్యాలను, హాస్టలు వార్డెన్లను బెదిరిస్తూ, బ్లాక్మెయిలింగ్ పాల్పడుతూ వసూళ్ల దందా నిర్వహిస్తున్నారు.

కొన్ని విద్యార్థి సంఘాల నేతలు ఆయా యాజమాన్యాల దగ్గరికి వెళితే ఇక కాసుల వర్షం కురిపించాల్సిందే లేకపోతే ఆందోళన చేస్తాం, మీ పాఠశాలను సీజ్ చేయిస్తాం, మీ భరతం పడతామని తరచూ బెదిరించటం ఇక్కడ పరిపాటి అయింది. అక్రమంగా

అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, యూనిఫామ్ అమ్మకాలు చేస్తున్నారని, పుస్తకాలు అమ్ముతూ నిలువు దోపిడీకి పాల్పడుతున్నారంటూ ఆయా నాయకులు చేసే మొదటి ఆరోపణలు ఇవి.

ఏ తరగతికి ఫీజు ఎంత వసూలు చేయాలి అన్న జీవో సైతం ఆ విద్యార్థి సంఘాల నేతలకు ఇప్పటివరకు తెలియకపోవటం కొస

మెరుపు. సరి కదా పుస్తకాలు యూనిఫాం విక్రయించకూడదనే నిబంధనలకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు సైతం వారికి తెలియవు. కేవలం అధిక ఫీజులు అనేది విద్యార్థి సంఘాల ఊతపదం.

కొన్ని విద్యాసంస్థలు వీరి మాటలు బే ఖాతాలు చేస్తున్నారు. మరికొందరు వేలాది రూపాయలు పాప పరిహారంగా చెల్లించి చేతులు దులుపుకుంటున్నారు.

– విద్యార్థి సంఘాల నేతలు విద్యార్థుల ఫీజుల విషయంలో పెద్దగా చేసిందేమీ లేదు. కనీసం ఈ నాయకులను ఏ ఒక్క తల్లిదండ్రులు ఆశ్రయించిన దాఖలాలు మచ్చుకైనా లేవు. ఫీజు తగ్గిస్తాం అంటూ నమ్మబలికి తల్లిదండ్రుల నుంచి వసూలు చేసి, యాజమాన్యానికి చెల్లించకుండా ఫీజులు కాజేసిన సంఘటనలు కొన్ని యూనియన్ సంఘాలకు ఉన్నాయి.

– మండలంలోని ఆమిద్యాల గ్రామంలో ఓ ప్రైవేటు పాఠశాల యజమాని ఫీజు కోసం దళిత విద్యార్థిని బయటికి పంపారంటూ ఆరోపిస్తూ స్కూలు యాజమాన్య తో గొడవపడి అతనిని బెదిరించి కొందరు నాయకులు డబ్బులు వసూలు చేసిన సంఘటనలు ఉ న్నాయి.–

ఉరవకొండ ప్రాంతంలో సుమారు 30 సంఘాల దాకా ఉండగా వీటిలో నాలుగు ఐదు సంఘాలు ఏఐఎస్ఎఫ్ ఎస్ఎఫ్ఐ, ఐసా మాత్రం చురుగ్గా విద్యార్థి సమస్యలపై ఉద్యమిస్తున్నారు. మిగతా ఆర్ఎస్ వై ఎఫ్ ఉనికి లేదు, ఆర్ ఎస్ యు, పిఎస్యు, పిడిఎస్యు, పి ఎస్ ఎఫ్ ఎల్, ఐసో, ఎన్ ఎస్ యు ఐ కనుమరుగయింది యుఎస్ఎఫ్ఐ, జి వి ఎస్ ఎస్ , ఏబీవీపీ(ఉనికే లేదు) వైయ-స్సార్ ఎస్ యు (కనుమరుగు) ఎస్సీ ఎస్టీ జేఏసీ, ఎమ్మెస్ ఎఫ్, టిఆర్ఎస్ఎఫ్, ఎం ఎస్ యు ఐ, ఎంఆర్ఎఫ్, టిఎస్ఎస్ఎఫ్ (జాడే లేదు) ఎస్ జె ఎస్ ఎఫ్, ఏవీఎస్ఎఫ్, బీసీ విద్యార్థి సమాఖ్య వారు మాత్రం తూతూ మంత్రం గానే పనిచేస్తున్నారు.. మరికొన్ని సంఘాల ఉనికే ప్రశ్నార్థకంగా మారింది. స్కూలు ప్రారంభ సమయంలో మొదలు సంవత్సరాంతం వరకు ఆయా యాజమాన్యాలకు వీరి బెడద తప్పదు. అడ్మిషన్ల సమయంలో మామూలు చెల్లించాలి.సభలకు సన్మానాలకు సమావేశాల

ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు విక్రయిస్తే రూ 500000

ఉరవకొండ, డిసెంబర్ 3 (అనంత ప్రభ)

ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు విక్రయిస్తే ఐదు లక్షలు జరిమానా..విధిస్తామని ప్రభుత్వం హెచ్చరిస్తూనోటిఫికేషన్ జారీ చేసింది. మొదటిసారి తప్పు చేస్తే రూ అయిదు లక్షలు జరిమానా చెల్లించాలి.రెండోసారి అదే తప్పు చేస్తే మద్యం దుకాణం లైసెన్స్ రద్దు చేయాలని నిర్ణయంనోటిఫికేషన్లు జారీ చేసింది.మద్యం దుకాణం పరిధిలో బెల్ట్ షాపులు నిర్వహిస్తే ఐదు లక్షల జరిమానాఅని పేర్కొంది.ఇదే తప్పు రెండోసారి చేస్తే దుకాణం లైసెన్స్ రద్దుకు నిర్ణయం..

ఏపీ ఎక్సైజ్ చట్టం సెక్షన్ 47(1) ప్రకారం నోటిఫికేషన్ జారీ.ఇదే నిబంధన కింద బార్ లైసెన్సులకూ వర్తిస్తాయని విడుదల చేసిన నోటిఫికేషన్లో పేర్కొంది



నేడువిజయవాడలో విద్యార్థి హక్కుల సభ.

ఉరవకొండ, డిసెంబర్ 3 (అనంత ప్రభ)

ఈనెల నాలుగవ తేదీన విజయవాడలో నిర్వహించే విద్యార్థి హక్కుల సభకు ఐసా కు చెందిన విద్యార్థులు పెద్ద ఎత్తున బయలుదేరారు. ఉమ్మడి ప్రవేశ పరీక్షలు రద్దు చేయాలి. ప్రభుత్వ విద్యాలయాల్లో ఇంగ్లీష్ మీడియం కొనసాగించి వారికి రిజర్వేషన్ కల్పించాలి. ప్రైవేట్ యూనివర్సిటీలను రద్దు చేయాలి. అన్ని ప్రభుత్వ హాస్టల్లో ప్రభుత్వ విద్యాలయాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి. ఫీజుల పెంపుదలను వ్యతిరేకించాలి. విద్యారంగానికి బడ్జెట్లో అధిక శాతం నిధులు కేటాయించాలని కోరుతూ ఐసా ఉరవకొండకన్వీనర్ కురువ భీమేష్,నాయకులు చరణ్ తదితరులుపెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

ఈ డ్రింక్స్ ఉదయం పూట తాగితే.. అందమైన మెరిసే చర్మం మీ సొంతం..!

ప్రకాశవంతంగా మెరిసే ముఖం కావాలని ప్రతి ఒక్కరికీ ఉంటుంది. ముఖ్యంగా అమ్మాయిలకు ఈ కోరిక బలంగా ఉంటుంది. ఐతే, ప్రస్తుత లైఫ్‌స్టైల్, కాలుష్యం, ఒత్తిడి, రేడియేషన్ కారణంగా.. చర్మ సమస్యలు ఎక్కువ అవుతున్నాయి. మొటిమలు, బ్లాక్ హెడ్స్, టాన్, వైట్ హెడ్స్ వంటి సమస్యలు ఎక్కువ అవుతున్నాయి. ఈ సమస్యలను పరిష్కరించడానికి, అందమైన ముఖం సొంతం చేసుకోవడానికి ఏవేవో క్రీమ్‌లు వాడతారు, ట్రీట్‌మెంట్స్ తీసుకుంటూ ఉ ంటారు. కొంతమంది న్యాచురల్ ప్యాక్స్‌తో ఈ సమస్యలకు చెక్ పెట్టాలనుకుంటారు. అయితే, చర్మానికి బయట నుంచి క్లీన్ చేయడం, పోషణ అందించడం ఎంత ముఖ్యమో.. లోపలి నుంచీ అంతే కేర్ తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. మిలమిల మెరిసే చర్మం కావాలంటే.. దాన్ని డిటాక్స్ చేయడం చాలా ముఖ్యం. మీ చర్మం మెరుస్తూ ఉ ండేందుకు ప్రతి రోజూ ఉదయం తాగాల్సిన కొన్ని డిటాక్స్ డ్రింక్స్ చూసేయండి.

పసుపు టీ..

పసుపులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ వంటి వివిధ ఔషధ గుణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది మన చర్మంపై మొటిమలను తొలగించడానికి, గాయాలను నయం చేయడానికి సహాయపడుతుంది. పసుపు చర్మం మంట, చికాకు వంటి సమస్యలను పరిష్కరిస్తుంది. పసుపు టీ తాగడానికి ఒక గ్లాస్ నీళ్లలో అర స్పూన్ పసుపు వేసి 5 నిమిషాల పాటు మరిగించండి. ఆ తర్వాత స్టవ్ ఆఫ్ చేసి... కొంచెం నిమ్మరసం, తేనె కలిపి గోరువెచ్చగా తాగలి. ఇలా రోజూ ఉదయం తాగితే.. స్పాట్ లెస్ బ్యూటీ మీ సొంతం.

విటమిన్ సి డ్రింక్స్..

విటమిన్ సి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. విటమిన్ సి శరీరంలోని కెమికల్ టాక్సిన్స్ నుంచి శరీరాన్ని రక్షిస్తుంది. విటమిన్ సిలో యాంటీ ఏజింగ్ గుణాలు ఉంటాయి. ఇది ఫ్రీరాడికల్స్ నుంచి చర్మ కణాలను రక్షిస్తుంది. వృద్ధాప్య ఛాయలను నివారిస్తుంది. విటమిన్ సి డ్రింక్ తయారు చేయడానికి.. రాత్రి పూట మీకు కావలిసినంత నీటిలో నిమ్మ, పైనాపిల్ , కివీ, ఆరెంజ్ సహా మీకు నచ్చిన సిట్రస్ పండ్లు వేసుకోవచ్చు. ఈ నీటిని ఉదయం పూట తాగండి. ఇది శరీరాన్ని, చర్మాన్ని శుభ్రపరిచే బెస్ట్ డిటాక్స్ డ్రింక్ అని చెప్పొచ్చు.

గ్రీన్ జ్యూస్..

ఆకుపచ్చని కూరగాయలు, పండ్లలో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్స్ మెండుగా ఉంటాయి. ఇవి చర్మం నుంచి మలినాలను, వ్యర్థాలను తొలిగించి.. చర్మాన్ని డిటాక్స్ చేస్తాయి. దీంతో చర్మం తాజాగా, ప్రకాశవంతంగా మారుతుంది.
ఎలా తయారు చేసుకోవాలి..

పాలకూర, గ్రీన్ యాపిల్, కీరా, చిన్న అల్లం ముక్కను.. మిక్సీ జార్ వేసి కొన్ని నీళ్లు పోసి జ్యూస్‌లా చేయాలి. దీనికి టేస్ట్ కోసం కొంచెం నిమ్మరసం యాడ్ చేసుకోవాలి. ప్రతి రోజూ ఉదయం ఈ జ్యూస్ తాగితే.. చర్మమే కాకుండా శరీరం మొత్తం డిటాక్స్ అవుతుంది.

దానిమ్మ జ్యూస్..

దానిమ్మలోని యాంటీఆక్సిడెంట్లు చర్మంలోని మలినాలను తొలగిస్తాయి. చర్మానికి తాజాదనం, మెరుపును అందిస్తాయి. దానిమ్మలోని లైకోపీన్ మంచి రంగును ఇస్తాయి. వృద్ధాప్య ఛాయలు త్వరగా రాకుండా నివారిస్తుంది. మిమ్మల్ని యవ్వనంగా ఉంచుతుంది. ఉదయం పూట దానిమ్మ జ్యూస్ తాగితే.. మీ చర్మంలోని మలినాలు తొలగి ఫ్రెష్‌గా ఉ ంటుంది.

పుచ్చకాయ, తులసి జ్యూస్..

పుచ్చకాయ, కీరా, తులసి జ్యూస్ బెస్ట్ డిటాక్స్ డ్రింక్ అని చెప్పవచ్చు. ఇది చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. చర్మంలో నూనె స్రావాన్ని సమతుల్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. పుచ్చకాయలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ మైక్రోబియల్ గుణాలు చర్మాన్ని యవ్వనంగా ఉంచుతాయి. కీరా, పుచ్చకాయలో.. పొటాషియం కంటెంట్ శరీరంలో అదనపు సోడియంను గ్రహించడంలో సహాయపడుతుంది. దీని వల్ల చర్మం హైడ్రేట్‌గా ఉ ండి.. మెరుస్తూ ఉంటుంది.
అరకప్పు పుచ్చకాయ, సగం దోసకాయ, కొద్దిగా తులసి వేసి బాగా గ్రైండ్ చేసి జ్యూస్‌ను ఫిల్టర్ చేయాలి. దీనిలో కాస్త నిమ్మరసం కలిపి.. ఉదయం పూట తాగితే చర్మం మెరుస్తుంది.